'ఆర్ఎంపీ, పీఎంపీలకు శిక్షణ ఇచ్చి.. సర్టిఫికెట్లు జారీ చేయాలి'

చిక్కడపల్లి, జూలై 10 : ఆర్ఎంపీ, పీఎంపీలకు శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్లను జారీ చేయాలని ప్రొఫెసర్ కోదండ రామ్ అన్నారు. తెలంగాణ ఆర్ఎంపీ, పీఎంపీ ఉమ్మడి సంఘాల ఆధ్వర్యంలో బుధవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ప్రభుత్వం వైజ్ఞానిక శిక్షణ, అధికారిక సరిఫికెట్లు ఇవ్వాలని సభ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ప్రొఫెసర్ కోదండ రామ్ మాట్లాడుతూ.. జీవోలను అమలు చేసి ట్రైనింగ్ ఇచ్చి, సర్టిఫికెట్లు జారీచేసే బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. వాళ్లపై కేసులు బనాయించడం సమస్యకు పరిష్కారం కాదని అభిప్రాయపడ్డారు. జీవోలు అమలు చేసి వాళ్లకు పరిధి విధించి వైద్యం చేసే విధంగా చేయడమే మార్గమన్నారు. సమస్యలను సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. వేదిక నాయకుడు చొప్పరి శంకర్ ముదిరాజ్ అధ్యక్షతన జరిగిన సభలో డాక్టర్ బ్రహ్మారెడ్డి, విజ్ఞాన దర్శిని అధ్యక్షుడు రమేశ్, వేదిక నాయకులు ఎస్.వెంకట్ రెడ్డి, పూలగం మోహన్ హుస్సేన్, పంగ మల్లేశం, హరిబాబు, రాజమౌళి, రమాశంకర్, రవిశంకర్, తాహేర్, పిట్టల నాగేశ్వర రావు, శంకరయ్య పాల్గొన్నారు.

సభలో మాట్లాడుతున్న ప్రొఫెసర్ కోదండ రామ్

ఎన్ఐఎస్‌టీలో మొక్కలు నాటిన ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, కార్పొరేటర్ పద్మా వెంకట్‌రెడ్డి

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

అంబర్‌పేట్, జూలై 10 : పర్యావరణాన్ని కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటాల్సిన అవసరం ఎంతైనా ఉందని అంబర్‌పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా బుధవారం బాగ్‌అంబర్‌పేట్‌లోని ఎన్ఐఎస్‌టీలో కార్పొరేటర్ పద్మా వెంకట్‌రెడ్డితో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో అర్బన్ బయోడైవర్సిటీ డైరెక్టర్ శ్రీనివాసరావు, డిప్యూటీ డైరెక్టర్ రాజ్‌కుమార్, మేనేజర్ భాస్కర్, మహేశ్వరి, గణేశ్, సూపర్ వైజర్ శ్రీధర్, బీఆర్ఎస్ నాయకులు చంద్రమోహన్, నరసింహారావు, మోర శ్రీరాములు, మిర్యాల శ్రీనివాస్, గోవింద అర్జున్, వెంకటరమణ రాజు, శ్రీకాంత్ చౌదరి, బాల్‌రాజ్, శ్రీహరి పాల్గొన్నారు.

ఐసీఎస్ఐ హైదరాబాద్ చాప్టర్ కృషి ప్రశంసనీయం

తెలుగు యూనివర్సిటీ, జూలై 10 : ఐసీఎస్ఐ హైదరాబాద్ చాప్టర్ కృషి ప్రశంసనీయమని సెక్యూరిటీస్ అండ్ ఎక్స్‌చేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబీ) చెన్నై ప్రాంతీయ జనరల్ మేనేజర్ సూరజ్‌మోహన్ అన్నారు. సెబీ నిబంధనలకు అనుగుణంగా క్యాపిటెల్ మార్కెట్‌లోని సంస్థలు వ్యహరించినప్పుడే పెట్టుబడిదారులు ఆసక్తి చూపుతారని సెక్యూరిటీస్ అండ్ ఎక్స్‌చేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబీ) చెన్నై ప్రాంతీయ జనరల్ మేనేజర్ సూరజ్‌మోహన్ అన్నారు. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కంపనీ సెక్రటరీస్ ఆఫ్ ఇండియా హైదరాబాద్ చాప్టర్(ఐసీఎస్ఐ)ఆధ్వర్యంలో నగరంలోని కార్యాలయంలో వికసిత్ భారత్ వారంలో భాగంగా ' క్యాపిటల్ మార్కెట్ల ద్వారా ఆర్థిక త్వరణం' అంశంపై బుధవారం సదస్సు జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన సూరజ్‌మోహన్ మాట్లాడుతూ..

సెబీ నిబంధనలకు అనుగుణంగా క్యాపిటెల్ మార్కెట్‌లోని సంస్థలు వ్యహరించినప్పుడే పెట్టుబడిదారులు ఆసక్తి చూపుతారన్నారు. ఐసీఎస్ఐ సంస్థ కంపనీ సెక్రటరీస్ కోర్సుల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం మంచి పరిణామమని ప్రశంసించారు. ఐసీఎస్ఐ హైదరాబాద్ చాప్టర్ చైర్మన్ లక్ష్మీనారాయణ గుప్త మాట్లాడుతూ.. భారత ప్రభుత్వ కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ పరిధిలో పనిచేస్తున్న తమ సంస్థ వృత్తిపరంగా నాణ్యమైన విద్యబోధన చేయడంలో కృషి చేస్తుందన్నారు. ఐసీఎస్ఐ కౌన్సిల్ సభ్యులు వెంకటరమణ, మనోజ్‌కుమార్ పుర్చే, కార్యదర్శి మహదేవ్ తిరునగరి, హైదరాబాద్ చాప్టర్ కార్యదర్శి శిల్పాబంగ్, వక్తలు పవన్‌కుమార్, సుప్రితిమ్ మిత్ర పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఐసీఎస్ఐ హైదరాబాద్ చాప్టర్ ఈ న్యూస్ లెటర్‌ను వక్తలు ఆవిష్కరించారు.

వికసిత్ భారత్ వారంలో భాగంగా క్యాపిటల్ మార్కెట్ల ద్వారా ఆర్థిక త్వరణం అనే అంశంపై జరిగిన సదస్సులో పాల్గొన్న వక్తలు

బాధ్యతల స్వీకరణ.. సన్మానం

చిక్కడపల్లి, జూలై 10 : కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తామని ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని కార్మిక కమిషనర్ కార్యాలయంలో బుధవారం ఐటీ మంత్రి, కార్మికశాఖ కమిషనర్ కృష్ణ ఆదిత్య సమక్షంలో కనీస వేతనాల సలహా మండలి చైర్మన్‌గా, ఐఎన్‌టీయూసీ జాతీయ కార్యదర్శి బి.జనక్ ప్రసాద్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. కార్మికుల కష్టనష్టాలు తెలిసిన నాయకుడికి పదవి దక్కడం సంతోషకరం అన్నారు. కార్మికులు మేలు చేసే విధంగా పని చేయాలని ఆకాంక్షించారు. చైర్మన్ జనక్ ప్రసాద్ మాట్లాడుతూ.. కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్, ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.డి.చంద్రశేఖర్, రాష్ట్ర నాయకులు భాస్కర్ రెడ్డి, బి.వెంకటేశ్వర రెడ్డి, జనార్దన్ రెడ్డి, నరసింహారెడ్డి, సి.త్యాగరాజన్, కె.సమ్మయ్య, వికాస్ యాదవ్, నరేందర్ పాల్గొన్నారు.



కనీస వేతనాల బోర్డు చైర్మన్ జనక్ ప్రసాద్‌కు అభినందనలు తెలుపుతున్న మంత్రి దుద్దిల్ల శ్రీధర్‌బాబు, తదితరులు

గుర్తుతెలియని వృద్ధుడు మృతి

కాచిగూడ, జూలై 10: రైల్వేస్టేషన్‌లో గుర్తుతెలియని వృద్ధుడు మృతి చెందాడు. ఈ ఘటన కాచిగూడ రైల్వే పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గుర్తుతెలియని వృద్ధుడు (60) శివరాంపల్లి రైల్వేస్టేషన్ ప్లాట్‌ఫారం చివర్లో కొన్నిరోజులుగా అనారోగ్యంగా ఉంటూ మంగళవారం రాత్రి మృతి చెందాడు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని ఉస్మానియా దవాఖానకు తరలించారు. మృతుడి ఒంటిపై పసుపు చొక్క, గోధుమ రంగు ప్యాంట్ ఉందని, ఎత్తు 5.3 ఉన్నట్లు పేర్కొన్నారు. కేసును కాచిగూడ రైల్వే పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

కలుషిత నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

గంగపుత్ర కాలనీలో డ్రైనేజీ పైపులైన్ పనులను ప్రారంభించిన ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్

ముషీరాబాద్, జూలై 10 : బస్తీల్లో కలుషిత నీటి సరఫరా, డ్రైనేజీ లీకేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ జలమండలి అధికారులను ఆదేశించారు. ముషీరాబాద్ డివిజన్ గంగపుత్ర కాలనీలో చేట్టనున్న డ్రైనేజీ పైపులైన్ నిర్మాణ పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే అడిక్‌మెట్ డివిజన్ కట్టబావి, అడిక్‌మెట్‌లలో పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు. కట్టబావి బస్తీల్లో కలుషిత నీటి సరఫరాతో ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు ఫిర్యాదు చేయగా వెంటనే పరిష్కారం కనుగొనాలని జలమండలి మేనేజర్‌ను ఆదేశించారు. గంగపుత్ర కాలనీలో 25 ఏండ్లుగా ఎదురవుతున్న డ్రైనేజీ లీకేజీ సమస్య పరిష్కారం కోసం పైపులైన్ నిర్మాణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. బస్తీల్లో మౌలిక సదుపాలు కల్పించడంతో పాటు పెద్దఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు చెప్పారు. ఇటీవల డ్రైనేజీ సమస్యల పరిష్కారం కోసం నిధులు వెచ్చించి పనులు చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో జలమండలి మేనేజర్ శివ, బీఆర్ఎస్వీ యూత్ విభాగం నాయకుడు ముఠా జయసింహ, బి.శ్రీనివాస్‌రెడ్డి, ఆకుల అరుణ్, ముచ్చకుర్తి ప్రభాకర్, శ్రీధర్‌రెడ్డి, దీన్ దయాల్ రెడ్డి, వి.సుధాకర్‌గుప్త, శ్యామ్‌సుందర్, నేత శ్రీనివాస్, మాధవ్, సయ్యద్ అస్లాం, ఎయిర్‌టెల్ రాజు, భాస్కర్ నేత, అబ్బు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న కూచిపూడి ప్రదర్శన

పురస్కార గ్రహీతలతో మాజీ ఎమ్మెల్సీ రామచందర్‌రావు

ముషీరాబాద్, జూలై 10 : శ్రీ ఆకాంక్ష చారిటబుల్ ట్రస్ట్, శ్రీవాణి నృత్యనికేతన్, నంది కళాక్షేత్ర ఆధ్వర్యంలో బుధవారం నల్లకుంట శృంగేరి శంకర మఠంలో నిర్వహించిన కూచిపూడి నృత్యప్రదర్శన ఆకట్టుకున్నది. నందిని నంది, చిన్నారుల నృత్యం కనులవిందుగా సాగింది. మాజీ ఎమ్మెల్సీ ఎన్.రామచందర్‌రావు ముఖ్యఅతిథిగా విచ్చేసి నృత్యకారులకు జ్ఞాపికలు అందచేసి సన్మానించారు. కార్యక్రమంలో శంకరమఠం కార్యనిర్వాహణాధికారి కృష్ణారావు, మాడుగుల గురునాథ్, ప్రసన్న, కవి రఘుశ్రీ, శ్రీఆకాంక్ష చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు పాలపర్తి సంధ్యారాణి పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యలు పరిష్కరించాలి

ఏఈ శేషయ్యకు వినతి పత్రం ఇస్తున్న ఆదర్శ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు సత్తయ్య గౌడ్

చిక్కడపల్లి, జూలై 10 : విద్యుత్ సమస్యలు పరిష్కరిచాలని ఆదర్శ్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు బుధవారం శంకర్‌మఠం ఏఈ శేషయ్యకు వినతిపత్రం సమర్పించారు. అసోసియేషన్ అధ్యక్షుడు సత్తయ్య గౌడ్, కార్యదర్శి భరత్‌భూషణ్ గౌడ్, కోశాధికారి సంపత్ రెడ్డి, ఉపాధ్యక్షుడు వెంకట్‌స్వామి గౌడ్ మాట్లాడుతూ.. సబ్‌స్టేషన్ పరిధిలోని బృందావన్ కాలనీ, అచ్చయ్యనగర్, పద్మకాలనీ ఫేస్-3 ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరారు. నివాసాలకు సమీపంలో ఉన్న హై టెన్షన్ తీగలను తొలగించి కేబుల్ ఏర్పాటు చేయాలని, కరెంట్ హెచ్చుతగ్గులను నియంత్రించాలన్నారు. ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద పేరుకుపోయిన చెత్త తొలగించాలని కోరామని, అధికారి సానుకూలంగా స్పందించారని తెలిపారు. కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యుడు శర్మ పాల్గొన్నారు.

మత్స్యకారుల సంక్షేమానికి కృషి

అబిడ్స్, జూలై 10 : మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఫిషరీస్ కార్పొరేషన్ ఫెడరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ పేర్కొన్నారు. జాతీయ మత్స్యకారుల రైతుల దినోత్సవం సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా రాయగిరి చెరువులో మత్యకార రైతులతో కలిసి బుధవారం వల వేశామన్నారు. ఈ సందర్భంగా మత్స్యకారుల సమస్యలను అడిగి తెలుసుకున్న సాయికుమార్ మాట్లాడుతూ.. గ్రామాల్లో సమృద్ధిగా వర్షాలు కురిసి చెరువులు నిండగానే చేప పిల్లలను వదిలి సంరక్షించాలని సూచించారు. మత్స్యకారులు ఆర్థికంగా ఎదిగేలా ప్రభుత్వం తోడ్పాటును అందిస్తుందని హామీ ఇచ్చారు. సీఎం రేవంత్‌రెడ్డి మత్స్యకార రంగం అభివృద్ధికి సహకారం అందించేందుకు కృషి చేస్తున్నారన్నారు. తెలంగాణ నుంచి దేశ, విదేశాలకు చేపలు ఎగుమతి చేసేలా అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు.

రాయగిరి చెరువులో వల వేస్తున్న ఫిషరీస్ కార్పొరేషన్ ఫెడరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్

ప్రజలు బాధ్యతతో మెలగాలి

అంబర్‌పేట్, జూలై 10 : పారిశుధ్యం విషయంలో ప్రజలు బాధ్యతతో మెలగాలని ఏఎంహెచ్ఓ హేమలత సూచించారు. నల్లకుంట డివిజన్ నరసింహ బస్తీలో రెండు రోజుల క్రితం సర్కిల్ డీఎంసీ, ఏఎంహెచ్ఓ హేమలత, అధికారులు పారిశుధ్యంపై అవగాహన కల్పించారు. రోడ్డుపై చెత్త వేయరాదంటూ పలు సూచనలు చేశారు. బుధవారం అధికారులు పరిశీలనకు వచ్చి చూడగా రోడ్డుపై నీళ్లు పారుతున్న దృశ్యాన్ని గమనించారు. దీనికి కారణమైన బస్తీవాసికి రూ. 3 వేల జరిమానా విధించారు. నీరు వదులుతున్న ఫొటో, వీడియో తమకు పంపిస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు.

అభివృద్ధికి కృషి చేయాలి..

ప్రజలకు అభివృద్ధిని అందించడానికి ప్రజాప్రతినిధులు కృషి చేయాలని ఎంఐఎం అధ్యక్షుడు, హైదదాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ అన్నారు. నాంపల్లి ఎమ్మెల్యే మాజిద్ హుస్సేన్ బుధవారం ఎంపీ అసదుద్దీన్ ఒవైసీతో కలిసి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ ప్రజలకు అందుబాటులో ఉంటూ.. సమస్యలు పరిష్కరించాలని సూచించారు. – మెహిదీపట్నం

కాంట్రాక్టు ఉద్యోగులకు న్యాయం చేయండి

నేషనల్ హెల్త్ మిషన్(ఎన్‌హెచ్ఎం)లో కాంట్రాకు పద్ధతిన పని చేస్తున్న 15వేల మంది ఉద్యోగులను రెగ్యూలరైజ్ చేయాలని, 5వ తేదీ లోపు వేతనాలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ తెలంగాణ ఎన్‌హెచ్ఎం కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఎన్‌హెచ్ఎం డైరెక్టర్ ఆర్‌వీ కర్ణన్‌ను కలిసి బుధవారం జాతీయ ఆరోగ్య మిషన్ ప్రధాన కార్యదర్శి రాజేశ్ ఖన్నా, సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం.నరసింహా, ఉపాధ్యక్షులు ఎస్.బాల సుబ్రహ్మణ్యం, ఎస్.సురేశ్‌గౌడ్, ఎన్. శ్రీనివాస్, టి. లావణ్య వినతి పత్రం అందజేశారు. – సుల్తాన్‌బజార్

ముజీబ్ హుస్సేనీ జన్మదిన వేడుకలు

కేక్ కట్ చేస్తున్న టీఎన్జీవో కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి ముజీబ్‌హుస్సేనీ

సుల్తాన్‌బజార్,జూలై 10 : టీఎన్జీవో కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి సేవారత్న డాక్టర్ ఎస్ఎం ముజీబ్ హుస్సేనీ జన్మదిన వేడుకలు నాంపల్లిలోని టీఎన్జీవో కేంద్ర సంఘంలో సంఘం అధ్యక్షుడు మారం జగదీశ్వర్ ఆధ్వర్యంలో జరిగాయి. డాక్టర్ ఎస్ఎం ముజీబ్ హుస్సేనీ కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో టీఎన్జీవో అసోసియేట్ అధ్యక్షుడు ముత్యాల సత్యనారాయణ గౌడ్, సభ్యులు ఇటిక్యాల కొండల్ రెడ్డి, పర్వతాలు పాల్గొన్నారు. టీఎన్జీవో హైదరాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఎంఎన్‌జే క్యాన్సర్ దవాఖానలోని అమ్మవారి ఆలయంలో పూజలు చేసి రోగి సహాయకులకు అన్నదానం చేశారు. నాంపల్లిలోని యూసుఫేయిన్ బాబా దర్గాలో చాదర్‌ను సమర్పించి అన్నదానం, డాన్‌బాస్కో అనాథ శరణాలయంలో అన్నదాన వితరణ చేపట్టారు. నాంపల్లి గృహకల్ప ఆవరణలోని జిల్లా శాఖ ఆవరణలో ముజీబ్‌హుస్సేనీ కేక్ కట్ చేశారు. జిల్లా శాఖ కార్యవర్గంతో పాటు 58 శాఖల అధ్యక్ష, కార్యదర్శులు ఆయనను శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో టీఎన్జీవో హైదరాబాద్ జిల్లా శాఖ కార్యదర్శి ఎస్. విక్రమ్‌కుమార్, కోశాధికారి బాలరాజ్, అసోసియేట్ అధ్యక్షుడు కేఆర్ రాజ్‌కుమార్, ఉపాధ్యక్షులు కురాడి శ్రీనివాస్, నరేశ్ కుమార్, సభ్యులు ఖాలేద్ అహ్మద్, వైదిక్ శస్త్ర, శ్రీధర్ నాయుడు, సుజాత,గీత, జిల్లా పీఆర్వో సయ్యద్ జహంగీర్, మాజీ కార్యదర్శి ప్రభాకర్, మహ్మద్ వహీద్, మహ్మద్ ముస్తఫా షరీఫ్, మిత్రులు ఉస్మానీ అలీ ఉస్మానీ, రామకృష్ణారెడ్డి, రోహిత్, రాజేంద్రనగర్ జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

టీఎన్జీవో కేంద్ర సంఘానికి నియమితులైన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి మారం జగదీశ్వర్, సేవారత్న డాక్టర్ ఎస్ఎం ముజీబ్ హుస్సేనీలను బుధవారం నాంపల్లిలోని టీఎన్జీవో భవన్‌లో టీఎన్జీవో డీఎంహెచ్ఎస్ యూనిట్ అధ్యక్షుడు మామిడి ప్రభాకర్, కార్యదర్శి హరి ఆధ్వర్యంలో యూనిట్ సభ్యులతో కలిసి సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో టీఎన్జీవో కేంద్ర సంఘం నాయకులు ముత్యాల సత్యనారాయణ గౌడ్, ఇటిక్యాల కొండల్‌రెడ్డి, రామినేని శ్రీనివాస్‌రావు, నగర శాఖ అధ్యక్షుడు కట్కూరి శ్రీకాంత్, డీఎంహెచ్ఎస్ యూనిట్ సభ్యులు చంద్రశేఖర్, విష్ణు పాల్గొన్నారు. – సుల్తాన్‌బజార్

PUBLIC NOTICE

The general public is hereby informed that my clients **No.1. Mr. KISHORE SINGH RAJPUROHIT** S/o Mr. PREM RAJ RAJPUROHIT, **No.2. Mr. ARJUN SINGH RAJPUROHIT** S/o Mr. PREM RAJ RAJPUROHIT & **No.3. Mr. MUKESH KUMAR RAJPUROHIT** S/o Mr. PREM RAJ RAJPUROHIT, all are HNo. 15-4-163/1/ TO 163/4, Osmanshahi, Gowliguda, Nampally, Hyderabad. Telangana State are Inter to Agreement Of Sale Paid the Advance amount purchase the Property **House bearing GHMC No. 5-2-696 and 697, Corresponding GHMC Nos. 5-2-697, 5-2-697/1, 5-2-697/2, admeasuring 121.00 Sq.yards or 101.15 Sq.meters (Consist Of G+2 Floor)., Situated at Old Risala Abdullah, Hyderabad, Telangana State.** with the Owner **No.1. Mr. CHHAJER BHARATH KUMAR JAIN ALIAS BHARATH KUMAR JAIN** S/o LATE. PARAS MAL JI JAIN & **No.2. Mr. SRAVAN KUMAR JAIN** S/o LATE. PARAS MAL JI JAIN, Both are R/o Hyderabad, Telangana State. If any person(s) having any right, interest or claim over the said property may contact the undersigned within (07) days from the date hereof with relevant documents, failing which sale deed would be executed and objections if any, received thereafter will not be entertained and deemed to have been waived.

Dt: 10/07/2024

T.D.S. Associates
(C/o DHIRENDRA SINGH Advocate)
MOHAMMED SHUJAUDDIN @ WASEEM SHOP No.5-6-3/24, MIM BUILDING DARRUSALAM,AGHAPURA, HYD.T.S. **9490932931, 9490467867.**

సెల్‌ఫోన్ దొంగల ముఠా అరెస్టు

మెహిదీపట్నం, జూలై 10 : సెల్‌ఫోన్లు, నగదు దొంగిలిస్తున్న ముఠాను లంగర్‌హౌస్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. పీఎస్‌లో విలేకరుల సమావేశంలో దక్షిణ, పచ్చిమ మండల డీసీపీ ఉదయ్ కుమార్‌రెడ్డి, గోల్కొండ ఏసీపీ సయ్యద్ ఫయాస్, లంగర్ హౌస్ సీఐ రఘు కుమార్‌తో కలిసి వివరాలు వెల్లడించారు. 5న టోలీచౌకీకి చెందిన అబ్దుల్ హసన్ ఖాజాగూడ నుంచి టోలిచౌకికి ఆటోలో వెళ్తున్న క్రమంలో ఆయనతో ప్రయాణిస్తున్న ముగ్గురు ఆగంతకులు కత్తితో బెదిరించి సెల్‌ఫోన్, పర్సు తీసుకొని బయటికి తోసివేశారు. బాధితుడు లంగర్‌హౌస్ పోలీసులకు ఫిర్యాదు చేయగా..సీసీ కెమెరాల ఆధారంగా వారిని బుధవారం పట్టుకున్నారు. రాజేంద్రనగర్ హసన్‌నగర్‌కు చెందిన మహ్మద్ సాజీద్, చింతల్‌మెట్‌కు చెందిన సయ్యద్ తౌకీర్ హుస్సేన్, సయ్యద్ వలీద్ హుస్సేన్ , నిజామాబాద్‌కు చెందిన సయ్యద్ రహ్మతుల్లా, నుమాన్ ఆటోల్లో ప్రయాణిస్తూ దోపిడీకు పాల్పడుతున్నారు. 5న జరిగిన ఘటనలో బాధితుడి ఫిర్యాదుతో రంగంలోకి దిగిన పోలీసులు సీసీ కెమెరాల ఫుటేజీల ఆధారంగా అనుమానాస్పదంగా తిరుగుతున్న ముఠాపై దాడి చేసి పట్టుకున్నారు. నుమాన్ పారిపోగా మిగిలిన నలుగురు దొరికారు. వీరి వద్ద నుంచి 20 సెల్‌ఫోన్లు, కత్తి, ఆటోనుస్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. కేసు దర్యాప్తులో ఉన్నది.

గోల్కొండ కోట ప్రధాన ద్వారం వద్ద గోడను కూల్చిన అధికారులు

భక్తుల సౌకర్యార్థం..

మెహిదీపట్న, జూలై 10 : గోల్కొండ బోనాల ఉత్సవాల సందర్భంగా పోలీసులు, పురావస్తు శాఖ అధికారులు చర్యలు చేపట్టారు. గోల్కొండ ప్రధాన ద్వారం వద్ద రాకపోకలకు ఇబ్బందులు తలెత్తకుండా బయటకు వెళ్లడానికి వీలుగా బుధవారం కోట గోడను కూల్చివేశారు. గురువారం గోల్కొండ రెండో బోనం సందర్భంగా ప్రధాన ద్వారం వద్ద భక్తులకు నడవడానికి సౌకర్యవంతంగా ఉండేందుకు కోట గోడను కూల్చి శుభ్రం చేశారు.

బోనాలకు వసతులు కల్పించాలి

అబిడ్స్, జూలై10 : ఆషాఢ మాస బోనాల నేపథ్యంలో గన్‌ఫౌండ్రి డివిజన్‌లోని పలు కమ్యూనిటీ హాళ్లకు మరమ్మతులు చేపట్టాలని కోరుతూ గన్‌ఫౌండ్రి కార్పొరేటర్ డాక్టర్ సురేఖ ఓం ప్రకాశ్ బుధవారం జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతికి వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో బీజేపీ ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఓం ప్రకాశ్ భీష్మ, తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతల స్వీకరణ.. అభినందనలు

రవీంద్రభారతి, జూలై 10 : ఆయిల్ సీడ్ కార్పొరేషన్ చైర్మన్‌గా జంగా రాఘవరెడ్డి బుధవారం బషీర్‌బాగ్‌లోని పరిశ్రమ భవన్‌లో బాధ్యతలు స్వీకరించారు. మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్‌లు రాఘవరెడ్డిని కుర్చిలో కూర్చోబెట్టి అభినందించారు. ఈ సందర్భంగా రాఘవరెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లా డీసీసీబీ చైర్మన్‌గా జిల్లాలోని రైతులందరికీ న్యాయం చేశానని, అదే విధంగా బ్యాంక్ అభివృద్ధికి కృషిచేశానని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రులు, ఎమ్మెల్యేలకు కృతజ్ఞతలు తెలిపారు.

ఆయిల్ సీడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డిని అభినందిస్తున్న మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్

నేడు గోల్కొండలో రెండో బోనం

మెహిదీపట్నం, జూలై 10 : తెలంగాణ ఆషాఢ మాసం బోనాల రెండో బోనం పూజ గురువారం చారిత్రాత్మక గోల్కొండ కోట జగదాంబిక మహంకాళి ఎల్లమ్మ ఆలయంలో జరగనున్నది. ఆదివారం మొదటి బోనం పూజలో జరిగిన తప్పిదాలు పునరావృతం కాకుండా పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేయడానికి అధికారులు చర్యలు తీసుకున్నారు. ముఖ్యంగా కోటకు బోనాలను చేసుకోవడానికి వచ్చే భక్తుల కోసం, పూజలు, దర్శనానికి వచ్చే భక్తుల కోసం ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నామని గోల్కొండ బోనాల ఉత్సవ కమిటీ చైర్మన్ కాంత అరవింద్ మహేశ్ కుమార్ తెలిపారు.